# దేవుని పిల్లల స్వాతంత్ర్యము

## Freedom of the Children of God

**పాఠ్యోద్దేశము:** అన్ని విషయములలో ఆయనను ప్రేమించువారి యొక్క మంచి కోసం దేవుడు పనిచేయునని చూపించుట

**లేఖనము :** రోమా 8:18-39.

## ఉపోద్ఘాతము

అపొస్తలుడైన పౌలు ఆరు అలంకారిక ప్రశ్నల (rhetorical questions) ను మన వాక్యభాగములో చూపించెను. అవి మన రోమా పత్రిక అభ్యాసము యొక్క 3వ భాగము పునఃపరిశీలన కొరకు ఆధారమును రూపొందించును 31వ వచనం మొదలుకొని అవి ఈ క్రింది విధముగా ఉన్నవి:

1. ఇట్లుండగా ఏమందుము?
2. దేవుడు మనపక్షమునుండగా మనకు విరోధియెవడు?
3. ఆయనతో పాటు సమస్తమును మనకెందుకు అనుగ్రహింపడు?
4. దేవుని చేత ఏర్పర్చబడిన వారి మీద నేరము మోపువాడెవడు?
5. శిక్ష విధించువాడెవడు?
6. క్రీస్తు ప్రేమనుండి మనలను ఎడబాపువాడెవడు?

3వ భాగములోని పాఠములు రోమా 5:12 నుండి 8:39 వరకు ఉన్న వాక్యము నుండి తీసుకొనబడినవి. లోకములో "ఆదామునందున్న" సమస్యలనుండి మనకు స్వాతంత్ర్యము నిచ్చుటకై "క్రీస్తునందు" క్రైస్తవుల కొరకు దేవుడు ఏమి చేసెనో మనము అభ్యసించియున్నాము. ఆ సమస్యలు పాపము, మరణము, ధర్మశాస్త్రము మరియు దేవుని ఉగ్రత. ఇప్పుడు ఈ స్వాధీనపర్చుకొను కారకముల నుండి మనం ఎలా విడుదల పొందవలెనో మరియు ఎలా వ్యవహరించవలెనో మనకు తెలుసు. మనం కనుగొన్న క్రొత్త స్వేచ్ఛ యొక్క పురికొల్పు ప్రభావము అనునది మన జీవితాలలో మనం "అత్యధిక విజయులు"గా ఉండునట్లు మనల్ని నడిపించగల మరియు ప్రేరేపించగల దేవుని శక్తియైయున్నది. "ఆదామునందు" మానవుని పాపపు స్వభావము చేత మరియు సాతానుచేత అధిగమింపబడిన లోకములో మనము జీవించుచున్నప్పటికీ, మనము ఆత్మీయ జీవితములను జీవించగలము.

*ఈ స్వాతంత్ర్యము అనుగ్రహించి, క్రీస్తు మనలను స్వతంత్రులనుగా చేసియున్నాడు. కాబట్టి, మీరు స్థిరముగా నిలిచి మరల దాస్యమను కాడిక్రింద చిక్కుకొనకుడి. గలతీ. 5:1.*

## పాఠము

**"ఇట్లుండగా ఏమందుము?"** మానవాళి ఉనికి కొరకైన దేవుని ఉద్దేశాన్ని తెలియ జేయు పౌలు వివరణ కోసం అతడు సమయం మరియు నిత్యత్వము యొక్క సంపూర్ణమైన దృష్టిని తెలియపరిచాడు. ఈ సంపూర్ణమైన దృష్టి 28-30 వచనాలలో ఉన్నది. దయచేసి 1వ భాగము, మొదటి పాఠాన్ని పునఃపరిశీలన చేయుము. అన్నింటి యొక్క సర్వశక్తిగల మహిమా సృష్టికర్తను మరియు భూమి మీద ఆయనను ప్రేమించు వారితో ఆయనకున్న సంబంధమును గూర్చినదియే "ఇట్లుండగా" అను పదము. దేవుడు ప్రతి ఒక్కరిని ప్రేమిస్తున్నాడు, కనీసం వారు పరిపక్వత చెందు సంవత్సరాల లోనైనా ఆయన వారిని ప్రేమిస్తున్నాడు. సృష్టియందుగల ఆయన ఉద్దేశములో నుండి ఏ ఒక్కరైనా నశించిపోవలెనని ఆయన కోరడంలేదు (2 పేతురు 3:9). అయిననూ, ఆయనను నమ్మి ప్రేమించడం నేర్చుకొన్న వారే ఆయన ఉద్దేశములో ఉంటారు (1 కొరింథీ. 2:9,10). దేవుని ప్రేమను స్వీకరించి ఆయన పట్ల ప్రేమతో ప్రతిస్పందించాలని నిర్ణయించుకొన్న మన కొరకు ప్రావీణ్యముగల ఆరవ ప్రశ్న పౌలు మనకు ఇస్తున్న సవాలు. **యేసుక్రీస్తు ప్రేమనుండి ఒక క్రైస్తవుడ్ని ఎవరు వేరు చేయగలరు?** వ్యక్తిగతంగా జవాబును కనుగొనునట్లు ప్రభువు సంఘములోని ప్రతి సభ్యుడికి పౌలు ఈ ప్రశ్న వేస్తున్నాడు. అయినప్పటికిని, జవాబు ఏమిటంటే-దేవుడు, క్రీస్తు మరియు పరిశుద్ధాత్మ యొక్క ప్రేమ నుండి నన్ను వేరుచేయగలిగేది **నేనొక్కడ్ని మాత్రమే.**

**ఇట్లుండగా** అనేది దేవుని కుమారుడైన, యేసుక్రీస్తును మన రాజుగా మరియు యాజకునిగా కూడా కలిగియుంటుంది. రాజుగా నున్న ఆయన పాత్రలో, యేసు దేవుని బిడ్డలను ఆయన యొద్దకు తీసుకురావడానికి సాతాను శక్తులకు వ్యతిరేకంగా క్రైస్తవులను నడిపిస్తున్నాడు (యెషయా 43:6,7; రోమా 16:20). ప్రార్థనలో మనం దేవునికి ఒక విన్నపాన్ని చేసుకొన్నప్పుడు మన ప్రధానయాజకుడైన యేసు మన కొరకు విజ్ఞాపన చేయడం కొనసాగిస్తూ ఉంటాడు (24వ). అదే విధంగా పరిశుద్ధాత్మ కూడా "మన బలహీనతలో" సహాయము చేయును (26వ). "క్రీస్తునందు" దేవుడ్ని ప్రేమిస్తున్న క్రైస్తవుల కొరకు దైవత్వములోని మూడు వ్యక్తిత్వాలు ఇలా ఇప్పటికిప్పుడు పని చేస్తున్నాయి (కొలొస్స. 2:9,10). విశ్వాసమూలమున జీవించు మనం ఉన్న కార్యక్రమము ఇప్పుడు పూర్తిగా పనిచేస్తుంది (full operation). ఒక పాపి యొక్క వ్యక్తిత్వాన్ని మరియు గుణాన్ని దేవుని యొక్క ధైర్యవంతమైన కుమారుని వలె మార్చే ఒక శక్తి భరితమైన కార్యక్రమమిది. దీనిని బట్టి మనం ఏ చెప్పగలము? దేవునికి స్తోత్రము!

దేవుని నిత్య రాజ్యము కొరకు పిల్లల్ని అభివృద్ధిపరచు ఈ కార్యక్రమము క్రైస్తవులమైన మన కోసం మన సమాధానపరచు పరిస్థితి తర్వాత వెంటనే ప్రారంభమవు తుంది (రోమా 5:11). సమాధాన

స్థితి అనేది "కటల్లస్సొ" (katallasso) అనే గ్రీకు పదము నుండి తర్జుమా చేయబడింది. దీని అర్థమేమింటే మానవుడు మరియు తన సృష్టికర్త మధ్య ఉన్న సంబంధమార్పు. పాపులు దేవునికి శత్రువులు (రోమా 5:10). మనం పాపానికి దాసులమైయుంటిమి. పౌలు గలతీయులకు చెప్పాడు, "కాబట్టి నీవిక దాసుడవు కావు కుమారుడవే. కుమారుడవైతే దేవుని ద్వారా వారసుడవు" గలతీ. 4:7. **ఈ సంగతులు** దేవుని బిడ్డలవలె ఆయనతో నిత్యత్వములో ఉండునట్లు మనల్ని సిద్ధపరస్తున్నాయి (రోమా 8:19). మనము మన శారీరక క్రియలను చంపుట కొనసాగించు చోట ఇది ఆత్మీయ సాధకమైయున్నది (రోమా 8:13). ఇది మన మహిమ యొక్క నిరీక్షణయైన క్రీస్తును మనలో వృద్ధి చేస్తుంది (కొలొస్స. 1:27). అన్నియు జరుగుటకు దేవుడు కారణముగా ఉన్నాడు ప్రత్యేకముగా మన శ్రమలు మన మంచి కొరకు పనిచేయును. ఎందుకంటే మనము ఆయనను ప్రేమించు చున్నాము (రోమా 5:3-5).

క్రీస్తునందు ఈ శక్తిభరితమైన చర్యలన్నింటినుండి దేవుడు ఆశిస్తున్నది ఏమిటి? "క్రీస్తునందు" క్రైస్తవులమైన మనము ఆదాము స్వభావములో ఉండగా, ఆయన చిత్తము చేయుట ద్వారా ఆయన మహిమ రాజ్యము కొరకు ఫలమును ఇచ్చేవారమై ఉండాలని దేవుడు మనలను కోరుచున్నాడు (రోమా 7:4; 12:2; 14:17). ఒకటవ అధ్యాయము ఇరవై ఎనిమిదవ వచనం నుండి ముప్పై ఒకటవ వచనం వరకు ఉన్న పౌలు జాబితాలోని ఏవైనా కొన్ని గుణలక్షణాలను మనం కలిగియున్నామేమో అని మనల్ని మనం పరిశీలించుకోవాలని అతడు కోరుతున్నాడు. మనం నరహంతకులము కాకపోవచ్చు కాని, అసూయ, ద్వేషం, మోసం మరియు పగ వంటి వాటి సంగతి ఏమిటి. "దేవుని పోలికె"లో ఉన్న ఆత్మ కలిగిన మరొక వ్యక్తిని గూర్చి కొన్నిసార్లు వ్యర్థమైన మాటలు చెప్పుచూ అతడ్ని మనం తిడుతున్నామా (యాకోబు 3:9). మన అనారోగ్యకర లక్షణాల్నిటిని పన్నెండవ అధ్యాయములో పౌలు జాబితాలోని ఆరోగ్య కరమైన లక్షణాలుగా మార్చుకోవాలని దేవుడు కోరుతున్నాడు:

> *మీ ప్రేమ నిష్కపటమైనదై యుండవలెను. చెడ్డ దాని నసహ్యించుకొని మంచి దానిని హత్తుకొని యుండుడి. సహోదర ప్రేమ విషయములో ఒకని యందొకడు అనురాగము గలవారై, ఘనత విషయములో ఒకని నొకడు గొప్పగా ఎంచుకొనుడి. ఆసక్తి విషయములో మాంద్యులు కాక, ఆత్మయందు తీవ్రత గలవారై ప్రభువును సేవించుడి. నిరీక్షణగలవారై, ప్రార్థనయందు పట్టుదల కలిగియుండుడి. పరిశుద్ధుల అవసరములలో పాలుపొందుచు, శ్రద్ధగా ఆతిథ్యము ఇచ్చుచుండుడి.*
> *రోమా 12:9-12.*

(ఈ జాబితా 20వ వచనం వరకు కొనసాగి క్రింది వాక్యంతో ముగించబడుతుంది):

> ***కీడు వలన జయింపబడక, మేలు చేత కీడును జయించుము.*** *రోమా 12:21*

భూమి మీద మన సమయం గతించిన తర్వాత పరలోకమందు తన కుమారుల వలె మనం నిత్యజీవాన్ని కలిగియుండాలని దేవుడు ఆశిస్తున్నాడు (రోమా 5:10,11; 6:23; ప్రకటన 3:21).

**"దేవుడు మన పక్షముననుండగా మనకు విరోధియెవడు?"** 31వ వచనము. మనం దేవునికి శత్రువుగా ఉండినందుకు పశ్చాత్తాపపడక మునుపే మన కొరకు తన కుమారుడు చనిపోవునట్లు ఆయన తన కుమారుడ్ని పంపించాడు గనుక దేవుడు మనకు విరోధి కాడని మనకు తెలుసు (రోమా 5:8). మనం ఆయనకు శత్రువులమై యున్నప్పుడే దేవుడు మనల్ని ప్రేమించినట్లయితే, మనమిప్పుడు ఆయనను ప్రేమించుటకు నిర్ణయించుకున్నాము గనుక ఖచ్చితంగా ఆయన మనల్ని ఇప్పుడు కూడా ప్రేమిస్తున్నాడు. దేవుని కంటె గొప్ప శక్తి ఏదీ లేదు; కాబట్టి, అన్ని శక్తులపైని సర్వోత్కృష్టమైన శక్తి (supreme power) **మన పక్షమందుండి** "క్రీస్తునందు" మనకు క్రొత్త నిబంధనను అనుగ్రహించెను. దేవుని ప్రేమ గుణములో ఆయన ఇప్పటికీ మన కొరకు ఉన్నాడనే ఋజువు కనబడుతుంది (రోమా 5:6-8). మనం ప్రేమించక మునుపే ఆయన మనల్ని ప్రేమించాడు. దేవుని అగాపే (ప్రేమ) వలన భౌతిక మరియు ఆత్మీయ మరణాల నుండి బయటపడే మార్గం మనకు లభ్యమయ్యింది. దేవుడు మన కొరకేనని విశ్వాసము చేత మనము జీవించినప్పుడు, మనము ఏ శక్తికి భయపడము. క్రైస్తవులు, దేవుని క్రొత్త నిబంధనలో చేయబడిన వాగ్దానముల యందు మాత్రమే కాదు విశ్వాసమూలముగా జీవించుదురు; మనము అబ్రాహాము వలె "ఆయన వాగ్దానము చేసిన దానిని నెరవేర్చుటకు సమర్థుడని రూఢీగా విశ్వసించి విశ్వాసమువలన బలము" నొందాము (రోమా 4:21).

**"ఆయనతో పాటు సమస్తమును మనకెందుకు అనుగ్రహింపడు?"** 32వ వచనము. మనకు దేవుడు ఏమి ఇవ్వాలని ఇష్టపడుచున్నాడో అను దానిని గూర్చి మన మనస్సులలో ఏదైన ప్రశ్న మిగిలి ఉన్నదా. ఆయన సహనము మరియు ప్రేమ అనేక మార్గాలలో చరిత్ర అంతటిలో కనుపరచబడింది. పౌలు బర్నబాలు లుస్త్రలోనున్న దేవతారాధికులకు గుర్తుచేసారు:

> *ఆయన గతకాలములలో సమస్త జనులను తమ తమ మార్గములయందు నడువ నిచ్చెను. అయినను ఆయన ఆకాశమునుండి మీకు వర్షమును, ఫలవంతములైన రుతువులను దయచేయుచు, ఆహారమునను(గహించుచు, ఉల్లాసముతో మీ హృదయములను నింపుచు, మేలు చేయుటచేత తన్నుగూర్చి సాక్ష్యము లేకుండ చేయలేదని బిగ్గరగా చెప్పిరి. అపొ. కార్య. 14:16, 17.*

మనము విజేయులుగా ఉండుటకు సృష్టించబడ్డాము, కాని ఓడిపోయేవారముగా కాదు. "క్రీస్తునందు" పరలోక స్థలములలో ప్రతి ఆత్మీయ ఆశీర్వాదమును దేవుడు మనకిచ్చుచున్నాడు (ఎఫెసీ. 1:3). రోమా యొక్క మొదటి ఎనిమిది అధ్యాయాల మన అభ్యాసములో ఈ ఆశీర్వాదములలో చాలా వాటిని మనము తెలిసి కొని యున్నాము. లోక రాజ్యంలో ఉన్న

సమస్యలనుండి మనకు దేవుడు స్వాతంత్ర్యము నిచ్చుటకు ఇది సరిపడియుండలేదు. రాజు మరియు యాజకునిగానున్న క్రీస్తుతో ఆయన మనకు క్రొత్త రాజ్యాన్ని అనుగ్రహించాడు. మన జీవితమును నడిపించుటకై మనము వాక్యమును కలిగియున్నాము. మన స్వభావమునకు జీవ నియమములను అన్వయించుకొనుటకై పరిశుద్ధాత్మ సహాయము చేయును (రోమా 8:13). ఆయన మనకు అభయమైయున్నాడు, "మృతులలో నుండి యేసును లేపిన వాని ఆత్మ మీలో నివసించిన యెడల, మృతులలో నుండి క్రీస్తు యేసును లేపినవాడు చావునకు లోనైన మీ శరీరములను కూడ మీలో నివసించుచున్న తన ఆత్మ ద్వారా జీవింప చేయును" (రోమా 8:11). "మనము దేవుని పిల్లలమని ఆత్మ తానే మన ఆత్మతో కూడ సాక్ష్యమిచ్చుచున్నాడు" (రోమా 8:16). మనకు గుర్తింపు ఉన్నది. దేవుడు తన నీతిని మనకు బయలుపరుస్తు తండ్రివలె మనలను ప్రేమించుచున్నాడు. సంఘమును మన సహోదరులవలె మనము కలిగియున్నాము మరియు ఈ గొప్ప ఆత్మ ప్రేరితమైన పత్రిక యొక్క మిగిలిన భాగము యొక్క అభ్యాసములో మనము నేర్చుకొనుచుండగా ఇంకా ఎంతో ఉన్నదని తెలుసుకొందుము.

**"దేవుని చేత ఏర్పర్చబడిన వారిమీద నేరము మోపువాడెవడు?"** 33వ వచనము. "మనము తన యెదుట పరిశుద్ధులమును నిర్దోషులమునై యుండవలెనని జగత్తు పునాది వేయబడకమునుపే, ప్రేమచేత ఆయన క్రీస్తులో మనలను ఏర్పరచుకొనెను". (ఎఫెసీ.1:6). దేవుని కృపవలన, ఈ ఆశీర్వాదములను మనకు ఇవ్వడానికి క్రైస్తవులమైన మనకు "క్రీస్తునందు" రెండు సిద్ధాంతములు ఇవ్వబడ్డాయి. విశ్వాసము ద్వారా నీతిమంతునిగా తీర్చబడుట అనేది మనల్ని నిందలేనివారిగా చేయును. మరియు పరిశుద్ధ పరచుట అనునది దేవుని దృష్టిలో మనము పరిశుద్ధులుగా ఉండనిస్తుంది. క్రియల నియమము ఆధారముగా ప్రతి ఒక్కరు మన మీద నేరము మోపగలరు కాని దేవుని విశ్వాసనియమము ఆధారముగా ఏ మూలమును బట్టి ఎవరూ నేరము మోపలేరు. దేవుడు న్యాయవంతుడు మరియు యేసు నందు విశ్వాసము కలిగినవానిని నీతిమంతునిగా తీర్చువాడు (రోమా 3:26). ఇది దేవుని కార్యక్రమము, పనిని జరిగించు దాని చేత దేవుడు నియమములను తయారుచేయును (రోమా 3:4). ఆయనను ప్రేమించుట నేర్చుకొను వారి కొరకు దేవుడు ఒక ప్రణాళిక కలిగియున్నాడు. అందుకే మానవాళి సృజించబడెను (రోమా 8:29). నమ్మకస్తులైన క్రైస్తవులు దేవుని సన్నిధిలోనున్న అతి పరిశుద్ధ స్థలములోని "కరుణా పీఠము"పై నివసిస్తారు (రోమా 3:25, హెబ్రీ. 6:19, 20; మత్తయి 27:51). అవును మనము బలహీనతలను కలిగి యున్నాము, అవును, దేవుడనుగ్రహించు మహిమను మనము పొందలేకపోయాము కాని ఎవరూ మనమీద నేరము మోపలేరు ఎందుకంటే మనము దేవుని చేత ఏర్పరచబడినవారము (రోమా 9:11, 12, 23, 24; 11:7).

**"శిక్ష విధించువాడెవడు"** 34వ వచనం. దేవుడు సర్వశక్తిని యేసుక్రీస్తునకు ఇచ్చాడు (మత్తయి 28:18). దేవుడు యేసు ద్వారా లోకానికి తీర్పు తీరుస్తాడు (రోమా 2:16). ఆయన మన పాపాల్ని బట్టి మనల్ని శిక్షించునా? సిలువ యందు విశ్వాసముగల ప్రజల కోసం యేసు పనిచేయుచున్నాడని ఆయన ఇప్పటికే ఋజువు చేసాడు. భౌతికంగా చనిపోయేవరకు విశ్వాసాన్ని మరియు పశ్చాత్తాపమును నిర్వహించు ప్రజల కొరకు ఆయన చనిపోయాడు. ఆయన లేపబడింది మనల్ని నీతిమంతులుగా తీర్చడానికి కాదా? (రోమా 4:25). "ఇకను ఎన్నడును జ్ఞాపకము చేసికొననని" దేవుడు వాగ్దానము చేసిన పాపముల విషయమై తీర్పు సమయంలో ఆయన మనల్ని శిక్షింపడు. హెబ్రీ. 8:12.

ఎంత అద్భుతమైన ఆలోచన: తీర్పు దినమున మనము ఎవరి ముందైతే నిలబడబోతున్నామో, ఆయనే ఇప్పుడు మన కొరకు ఉత్తరవాదిగా పనిచేస్తున్నాడు (1 యోహాను 2:1; హెబ్రీ. 9:26-28). మన "విజ్ఞాపనలు, ప్రార్థనలు, యాచనలు మరియు కృతజ్ఞతాస్తుతుల" పక్షముగా మన ప్రధానయాజకుడైన యేసు ఇప్పుడు దేవునికి విజ్ఞాపన చేయుచున్నాడు. 1 తిమోతి 2:1. ఆయన "పాపపరిహారార్థబలి" మన కొరకు నిరంతరం పనిచేయుట కొనసాగుచున్నది. "క్రీస్తునందు" అని క్రైస్తవులు చెప్పుకొను సమస్తము దేవుని దృష్టిలో "నీతిమంతులుగా తీర్చబడట"మైయున్నది (రోమా 5:18). యేసు గనుక మనలో విశ్వాసాన్ని కనుగొంటే, ఆయన మనల్ని శిక్షిస్తాడని మనం అనుకోకూడదు.

మనం శిక్షించబడుటకు కారణముగా ఉండాలని సాతాను ప్రయత్నిస్తున్నాడు (1 పేతురు 5:8). అయిననూ, "మీరు (మనం) అపవాది తంత్రములను ఎదిరించుటకు శక్తిమంతులగునట్లు దేవుడిచ్చు సర్వాంగ కవచమును" దేవుడు మన కనుగ్రహిస్తున్నాడు. ఎఫెసీ. 6:10. వాస్తవానికి, "అధికారులతోను, ప్రస్తుత అంధకార సంబంధులగు లోక నాధులతోను, ఆకాశమండల మందున్న దురాత్మల సమూహములతోను" పోరాడునట్లు క్రైస్తవులకు ఈ సర్వాంగ కవచములోని ప్రతి ఆయుధము అవసరమైయున్నది (ఎఫెసీ. 6:12).

దేవుడనుగ్రహించు సర్వాంగ కవచము యొక్క బలము అనేది మనం ఈ పత్రిక అంశాన్ని ఎలా స్వీకరిస్తామో అనే దానిపై ఆధారపడి ఉంది. "నీతిమంతుడు విశ్వాసమూలముగా జీవించును" (రోమా 1:17). ప్రత్యేక ఆయుధంలో ఉండే మన విశ్వాసమును బట్టి సర్వాంగ కవచములోని భద్రపరచు ప్రతి ఆయుధము అనేది మన జీవిత సందర్భము యొక్క భాగముగా మారుతుంది. ఎఫెసీ. 6:10-18 వరకు ఉన్న ప్రతి ఆయుధాన్ని చదివి ఆలోచించుము. మన విశ్వాసమనే డాలు అపవాది పారిపోవునట్లు ఎలా చేయునో గమనించుము (16వ; 1 పేతురు 5:9). "వారిని మోసపరచిన అపవాది అగ్ని గంధకములు గల గుండములో పడవేయబడెను. అచ్చట క్రూరమృగమును అబద్ధ

ప్రవక్తయు ఉన్నారు; వారు యుగయుగములు రాత్రింబగళ్లు బాధింపబడుదురు" (ప్రకటన 20:10). అపవాదిని దేవుడు అగ్నిగుండములో పడవేస్తాడు గనుక తీర్పు దినమున వాడు మనపై శిక్షమోపడానికి ఉండడు.

**"క్రీస్తు ప్రేమ నుండి మనలను ఎడబాపువాడెవడు?"** 35వచనము. పౌలు చెప్పాడు, "మన యెడల ప్రత్యక్షము కాబోవు మహిమ యెదుట ఇప్పటి కాలపు శ్రమలు ఎన్నతగినవి కావని యెంచుచున్నాను" (రోమా 8:18). మనము మరియు రోమాలోనున్న క్రైస్తవులు జాగ్రత్తపడాలని పౌలు కోరిన సందర్భము ఈ క్రింద ఉంది:

> *దేవుని కుమారుల ప్రత్యక్షత కొరకు సృష్టి మిగుల ఆశతో తేరి చూచుచు కనిపెట్టు చున్నది. ఏలయనగా సృష్టి, నాశనమునకు లోనయిన దాస్యములో నుండి విడిపింప బడి, దేవుని పిల్లలు పొందబోవు మహిమగల స్వాతంత్ర్యము పొందుదనను నిరీక్షణకలదై, స్వేచ్ఛగా కాక దానిని లోపరచిన వాని మూలముగా వ్యర్థపరచబడెను. సృష్టి యావత్తు ఇది వరకు ఏకగ్రీవముగా మూలుగుచు ప్రసవవేదన పడుచునున్నదని యెరుగుదుము. అంతేకాదు, ఆత్మ యొక్క ప్రథమ ఫలముల నొందిన మనము కూడ దత్త పుత్రత్వము కొరకు, అనగా మన దేహము యొక్క విమోచనము కొరకు కనిపెట్టుచు మనలో మనము మూలుగుచున్నాము. రోమా 8:19-23.*

ఈ లేఖనభాగము ఏమి జరిగిందో మరియు ఏమి జరుగుతుందో అనే వాటి యొక్క నిజమైన వాస్తవికతను తెలియజేస్తుంది. ఆదాము హవ్వలు దేవునితో గల నిబంధనను అతిక్రమించిన తర్వాత వెంటనే ఇది వాస్తవముగా మారెను (రోమా 5:12). క్రమక్రమంగా నాశనమయ్యే పరిస్థితిని దేవుడు ప్రవేశపెట్టడానికి గల ఒక కారణమేమింటే వారు మంచి చెడ్డల తెలివిని పొందుకున్నారు (ఆది. 3:22). ఈ దృశ్యం ఎప్పుడైతే ఒక క్రైస్తవుని "ప్రపంచ దృక్పథం"గా మారుతుందో, మరియు దాని యందు మనం విశ్వాసముంచినప్పుడు, మనం క్రీస్తు ప్రేమ నుండి వేరుపరచబడ జాలము. విశ్వాసమనునది ప్రేమ వలె మనకు మనం వ్యక్తిగతంగా చేసుకోవాల్సిన అవకాశము. మన కోసం దీనిని ఎవరూ చేయరు. రోమీయులకు వ్రాసిన పౌలు పత్రిక ద్వారా పరిశుద్ధాత్మ వలన దేవుడు ఈ దృశ్యాన్ని మనకు అనుగ్రహిస్తున్నాడు. ఇది దేవుడు మాత్రమే అనుగ్రహించగల దృశ్యము. ఈ దృశ్యమేమిటంటే ప్రతి క్రైస్తవుని ప్రస్తుత నిరీక్షణయైయున్నది. (24, 25 వచనములు).

దేవుడు మానవునికి ఊహించు సామర్థ్యమును దానంగా ఇచ్చాడు. దేవుని వాక్యము నుండి మన ఊహాత్మక ఆత్మీయ దృశ్యాల కొరకు మనం సారాంశాన్ని పొందగలము. మన మనస్సులలో నుండి ఆ దృశ్యాన్ని చెరిపివేసుకొనుటకు మనం కోరుకోగలము లేదా ఆ దృశ్యంలో మనం విశ్వాసముంచుటకు కోరుకోగలము. ఆత్మీయ ఊహాత్మక దృశ్యాలనేవి మన భవిష్యత్తు కొరకైన మన నిరీక్షణకు మూలమవుతాయి. మనలోని కొన్ని బలమైన స్వాభావిక కోరికలు కేవలం నిరీక్షణ వలన మాత్రమే తీర్చబడతాయి. మహిమ, ఘనత మరియు అక్షయత (భద్రత) కొరకైన "దేవుడిచ్చిన" అవసరతలు మనం "ఆదామునందు" జీవించుచుండగా నిరీక్షణతో సంతృప్తిపరచ బడగలవు. నిరీక్షణలేని వ్యక్తి సహనము యొక్క ప్రయోజనములేని వ్యక్తిగా నుంటాడు (25వ). సహనము అనేది మన శ్రమల చేత వృద్ధి కాబడుతుంది. దేవుని మహిమ కుమారుల కొరకైన మన స్వాభావిక అవసరతను అనుగ్రహించు మహిమతో పోల్చు కుంటే ఇప్పటి శ్రమలు ఎన్న తగినవి కావని పౌలు చెప్పాడు (హెబ్రీ. 12:4-8).

"క్రీస్తునందు" న్న ఈ ఆత్మీయ ఆశీర్వాదములన్నియు మనపై కురుస్తున్నప్పుడు దేవుడ్ని మరియు క్రీస్తును ప్రేమించడం సులభము. మన జీవితాలలో ఒకానొక సమయానికి మనం జవాబు చెప్పాల్సిన ప్రశ్న ఒకటుంది: "దేవుడు భౌతిక ఆశీర్వాదాలను ఆపివేసినప్పుడు కూడా ఆయన నన్ను ప్రేమిస్తున్నాడా?" మరొక మాటలో, క్రీస్తు గనుక మంచి శక్తిమంతుడు, ప్రేమించేవాడు అయితే, ఆయన మన పక్షమున ఉంటే, శ్రమలను, ఒత్తిడిని, హింసను, కరువును, వస్త్రహీనతను, అపాయమును మరియు ఖడ్గమును మనం అనుభవించునట్లు ఆయన ఎందుకు చేస్తున్నాడు? దేవుని నిత్య రాజ్యము కొరకు పిల్లల్ని వృద్ధి చేయడానికి అవసరమయ్యేది- "శ్రమల చేత దేవుని క్రమశిక్షణ" అని క్రైస్తవులు విశ్వసించి నిరీక్షించాలి. మానవ తల్లిదండ్రులు ఈ సూత్రాన్ని అర్థం చేసుకుంటారు (హెబ్రీ. 12:9). చాలా సందర్భాలలో, బోధకులు సువార్తీకరణ కొరకైన తమ వర్తమానాలలో "శ్రమల చేత క్రమశిక్షణ" అనే సూత్రాన్ని చేర్చడంలో విఫలమవుతున్నారు.

క్రీస్తు ప్రేమ నుండి మనలను ఎడబాపగలుగునది. ఏదియు లేదని అపొస్తలుడైన పౌలు ఒప్పింపచేసాడు. అయితే మనము క్రీస్తును ప్రేమించుట కొనసాగించి పరిస్థితుల కతీతమైన ఆయన ప్రేమను పొందాలని అతడు ఒప్పింపజేసాడు. మనము ఏ రీతిగా ఒప్పింపబడుదుము? పరిశుద్ధాత్మ చేత ప్రేరేపించబడిన పౌలు మరియు మన బైబిలు గ్రంథకర్తల యొక్క కన్నుల ద్వారా విషయములను చూచుట చేత ఒప్పింపజేయ బడగలము అనునదే జవాబు (రోమా 1:1-5).

దేవుని వాక్యమును వినుట వలన విశ్వాసము కలుగును (రోమా 10:17). దేవుని వాక్య అభ్యాసము వలన ప్రజల కొరకు విశ్వాస ద్వారము తెరువబడియున్నది (అపో. కార్య. 14:27). మనము తరువాత వేయాల్సిన అడుగు, మన విశ్వాసమునకు తగిన విధేయత (రోమా 1:5). దేవుని మహిమలో పాలుపంచుకొనుటను గూర్చిన మన నిరీక్షణను, మన విధేయత వలన కలుగు ఫలితము ప్రోత్సాహపరచును (రోమా 5:3-5; 8:24,25). క్రీస్తు యేసునందు దేవుని ప్రేమలో మనల్ని కాపాడు జీవితములో విశ్వాసము, విధేయత మరియు నిరీక్షణ అనునవి మార్గమైయున్నవి (రోమా 8:39).

జయించువారముగా మనల్ని మనము చూచు శక్తిమంతులగుటకై మనము "నిరీక్షణ పర్వతము" పైన తప్పక జీవించవలెను (32వ వచనము). భయంకరమైన భౌతిక స్థితుల క్రింద ఉన్నప్పటికిని క్రీస్తును ప్రేమించడాన్ని కొనసాగించుట చేత మనము గొప్ప విజయములను కైవసము చేసుకొందుము. మన శ్రమలు అనేవి మనలను ఆయన కుమారులుగా వృద్ధి చేయు దేవుని కార్యక్రమము అని క్రైస్తవులు దృష్టించుదురు (రోమా 5:3). ఆయన శ్రమపడిన విషయముల చేత యేసు కూడా విధేయతను నేర్చుకొనెను (హెబ్రీ. 5:8). విశ్వాసము మనకు సాతానుపై విజయము నిచ్చును. ఎందుకంటే ఆయనను ప్రేమించువారికొరకు మంచి జరుగునట్లుగా దేవుడు కారణమైయున్నాడని తెలుసుకొనుటకు మనము కొనసాగించెదము.

## చర్చ కోసం ప్రశ్నలు

1. మన వాక్యభాగమందు 31వ వచనములో పౌలు తన మనస్సులో కలిగియున్న **ఇట్లుండగా** అనేది ఏమిటి?
2. పౌలు మాట్లాడుతున్న **ఇట్లుండగా** అనే దానిలో క్రైస్తవులతో ఉన్నదెవరు?
3. ఒక క్రైస్తవుడు దేవుడు తన కొరకేనని పూర్తిగా గుర్తించినప్పుడు అతని మానసిక వాతావరణముపై ఇది ఎట్టి ప్రభావము చూపించును?
4. క్రీస్తు ప్రేమ నుండి వేరైపోయిన క్రైస్తవుని కొరకు ఎవరు బాధ్యులు?
5. సమాధాన స్థితిని నిర్వచించుము.
6. ఫల విభాగములో క్రైస్తవుల నుండి దేవుడు ఏమి ఆశిస్తున్నాడు.
7. దేవుడు మన కొరకే అని మరియు ఎల్లప్పుడు ఆయనను ప్రేమించు వారి కొరకే అని అనుటకు మన ఋజువు ఏమిటి?
8. "క్రీస్తునందు" దేవుడు మనకు ఉచితముగా అనుగ్రమించిన వాటిలో కొన్నిటిని పేర్కొనుము?
9. ప్రజలు దేవునియందు విశ్వాసముంచక పోయినాసరే వారి కొరకు దేవుడు జాగ్రత్త తీసుకొనెనని మానవ చరిత్ర అంతటి ద్వారా ఆయన ఎలా ఋజువు చేసు కున్నాడు?
10. పరిశుద్ధంగా మరియు నిందలేనివారముగా నుండుటకు క్రైస్తవులైన మనల్ని అనుమతించు రెండు సిద్ధాంతములు ఏమిటి?
11. క్రైస్తవులు దేవుని కుమారులుగా వృద్ధి చెందునట్లు సహాయము చేయుటకై పరిశుద్ధాత్మ పోషించుముఖ్య పాత్రలను పేర్కొనుము.
12. దేవుని చేత ఏర్పరచబడిన వారిపై నేరము మోపలేరనునది **కారణము లేనిదై యున్నది.** ఎందుకు?
13. ప్రత్యక్ష గుడారము మరియు దేవాలయము యొక్క అతిపరిశుద్ధ స్థలములో కరుణాపీఠము ఉన్నది. క్రైస్తవులు జీవింపబోవు కరుణాపీఠానికి ఇది ఎలా ఛాయగా ఉన్నదో వివరించుము.
14. మన ఉత్తరవాదియైన యేసు ఆయన మన కోసం తిరిగివచ్చునప్పుడు మనకు న్యాయాధిపతిగా ఉంటాడని క్రైస్తవులు పరిగణించకూడదు, ఎందుకు?
15. క్రైస్తవులు కోసం దేవుడనుగ్రహించిన సర్వాంగ కవచము యొక్క బలాన్ని దృఢపరచేది ఏమిటి?
16. నిజమైన ప్రపంచ దృక్పథము యొక్క విలువ ఏమిటి?
17. నిరీక్షించుటకు మానవుడు పొందుకొన్న దానం ఏమిటి?
18. క్రైస్తవులు నిరీక్షణకొరకైన తమ సారాంశాన్ని ఎక్కడ పొందుకుంటారు?
19. సహనము ఎలా అభివృద్ధిపరచబడుతుంది?
20. "అత్యధిక విజయములు"అనే పాత్రను క్రైస్తవులెలా సంపాదిస్తారు?